# సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి

- కాంగ్రెస్, బీజేపీ నాయకుల డిపాజిట్లు గల్లంతయ్యేలా తీర్పు
- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- భువనగిరి మండలంలో ఎన్నికల ప్రచారం



నాగిరెడ్డిపల్లిలో ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 19 : రానున్న రోజుల్లో ముచ్చటగా మూడోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని, సంక్షేమ పథకాలే గెలుపునకు బాటలు వేస్తాయని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నందనం, నాగిరెడ్డిపల్లి, ఎర్రంబెల్లి, నమాత్‌పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. ప్రతిపక్షాలు చెప్పే మాయమాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. భువనగిరి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ముందుకుసాగుతున్నానని, ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపడుతానని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిట్లు గల్లంతయ్యేలా ప్రజలు తీర్పునిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాండు, ప్రధాన కార్యదర్శి నీళ్ల ఓం ప్రకాశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ కంచి మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లమాస రమేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు అధికం లక్ష్మీనారాయణగౌడ్, ఎడ్ల సత్తిరెడ్డి, బలుగూరు మధుసూదన్‌రెడ్డి, జక్క రాఘువేందర్‌రెడ్డి, కేశవపట్నం రమేశ్, గోదా శ్రీనివాస్‌గౌడ్, సందెల సుధాకర్, పుట్ట వీరేశ్‌యాదవ్, ర్యాకల శ్రీనివాస్, భాస్కర్‌నాయక్, సిలువేరు యేసు, మధు, సర్పంచులు, ఎంపీటీసీలు బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర ఎన్నికల అధికారులు

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

- కేంద్ర ఎన్నికల అధికారులు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 19 : ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా విధులు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ జనరల్ అబ్జర్వర్ అజయ్ వీ నాయక్, కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా సూచించారు. ఆదివారం కలెక్టరేట్‌లో జనరల్ అబ్జర్వర్ సీఎన్ మహేశ్వరన్, పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్, కలెక్టర్ హనుమంతు కే జెండగేతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లతో విధులు నిర్వహించాలని, వెబ్ కాస్టింగ్ పరిశీలించాలని, బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకునేలా చూడాలన్నారు. హోమ్ ఓటింగ్ గోప్యతగా ఉండాలని, సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేసేలా, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా క్షేత్రస్థాయిలో స్వీప్ ప్రచార కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ హనమంతు కే.జెండగే ఎన్నికల ఏర్పాట్ల గురించి పవర్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల నిర్వహణలో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లో చేపట్టిన రూట్లు, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటర్ల సంఖ్య, స్వీప్ ప్రచార కార్యక్రమాలు, ఎపిక్ కార్డుల పంపిణీ, ఓటరు స్లిప్పుల పంపిణీ, దివ్యాంగులు, 80 వయస్సు పైబడిన వారికి హోమ్ ఓటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్లు, అత్యవసర విభాగాల సిబ్బందికి 12–డీ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వివరాలు, సీజ్ చేసిన మద్యం, నగదు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో ఏర్పాట్లు, భువనగిరి అరోరా కాలేజీలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లు, ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్, పోలింగ్ సిబ్బంది గురించి తెలిపారు. సమావేశంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్‌చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్‌రావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి పి.అమరేందర్, అడిషనల్ డిప్యూటీ పోలీసు కమిషనర్ రవికుమార్ పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ రోడ్ షోకు తరలిరావాలి

- విలేకరుల సమావేశంలో భువనగిరి మ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, పక్కన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

వలిగొండ, నవంబర్ 19 : వలిగొండ మండల కేంద్రంలో సోమవారం జరిగే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రోడ్ షోకు బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా తరలి రావాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయి గణేశ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయం 11 గంటలకు కేటీఆర్ రోడ్డు షో ఉంటుందని, మండల నలుమూల నుంచి తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. కాంగ్రెస్ అసత్య ప్రచారాలు చేస్తూ ఓటర్లను మాయ చేసే ప్రయత్నం చేస్తుందని, నమ్మి మోసపొవద్దని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని, గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో వలిగొండ మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామలు అభివృద్ధి చెందాయన్నారు. మరొక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే వలిగొండను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో నిర్వహించే రోడ్డు షోకు బీఆర్‌ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో పోల్చుకుంటే కాంగ్రెస్ అభ్యర్థి స్థిరత్వం లేని వ్యక్తని దుయ్యబట్టారు. సమావేశలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, ఏఎంసీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, సుర్కంటి వెంకట్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ పనుమటి మమతా నరేందర్‌రెడ్డి, వంగాల వెంకన్న, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, ముద్దసాని కిరణ్‌రెడ్డి, చిట్టెడి జనార్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, రమేశ్, పాండరి, శంకర్‌గౌడ్, రత్నయ్య పాల్గొన్నారు.

## జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో వీరాచారి

బొడ్రాయిబజార్, నవంబర్ 19 : కళావేదిక ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన 125 వ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన కవి, రచయిత పోతుగంటి వీరాచారి పాల్గొని కవితాగానం చేశారు. ఈ సందర్భంగా వీరాచారిని కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిముండ ప్రతాప్, రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్మన్ పిల్లంగొళ్ల శ్రీలక్ష్మి, రాష్ట్ర అధికార బాషా సంఘం చైర్మన్ పి.విజయబాబు ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీభూషణం, కన్వీనర్ కొల్లి రమావతి, చిట్టే లలిత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేశ్ పాల్గొన్నారు.

## ఎస్‌కేపీ ఫౌండేషన్ ఆధ్వరంలో ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న ఎస్‌కేపీ ఫౌండేషన్ సభ్యులు

వలిగొండ, నవంబర్ 19 : మండలంలోని గొల్నెపల్లి గ్రామానికి చెందిన పెద్దగోని శంకరయ్య కుమార్తె అశ్విని ఇటీవల భువనగిరి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్తను, కూతురిని కోల్పోయింది. విషయం తెలుసుకున్న శివకృష్ణపాలెం ఫౌండేషన్(ఎస్‌కేపీ) ఆధ్వర్యంలో బాధితురాలికి ఆదివారం రూ.10వేల ఆర్థిక సాయం, నిత్యావసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌కేపీ ఫౌండేషన్ అడ్వైజర్ గంగాపురం మత్స్యగిరి, చెరుకు మహేశ్, బావండ్లపల్లి లక్ష్మణ్, మిర్యాల భానుచంద్, వినోద్‌కుమార్, కావలి లింగస్వామి పాల్గొన్నారు.

## FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of Candidate : **Prabhakar Reddy Koosukuntla H.No:10-9, Lingavarigudem, Majira-sarvel, Sarvel, Narayanpur (Mdl.), Yadadri Bhuvangiri Dist-508253**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**

Name of Election : **GENERAL ELECTIONS TO TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY-2023**

Name of Constituency : **93-MUNUGODE ASSEMBLY CONSTITUENCY**

**1. PRABHAKAR REDDY KOOSUKUNTLA** a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of Cases(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Spl.Magistrate, Hayathnagar, Hayathnagar, Ranga Reddy District | FIR No:534/11, Police Station Hayathnagar CC no. 110/2015 | Pending | U/s. 341, 427 and 188 IPC Allegations of Wrongful Confinement, Trespass and disobedience of an order duly promulgated by a public servant during Telangana Agitation |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of the Court | Case No and dated | Name of Court & date(s) of Order(s) | Description of Offence(s) & Punishment Imposed |
|---|---|---|---|---|
| 1 | XIV Metropolitan Magistrate, Cyberabad | CCNo:1941/2009 Cheque Dishonoured | 18.09.2012 | Simple imprisonment for one month. Appeal has been CRL RP No:100/2012 on the file of II ADJ, RR Dist Both Parties Compromised in Lokadalath and the appeal was allowed and disposed by acquitting the appellant |